యర్రంశెట్టి శాయి
హ్యూమరాలజీ
2

మా కాలనీ పేరు మీకు తెలుసు కదా !

అది మా కాలనీ అంటే నా ఉద్దేశం నిజంగా మా సొంతకాలని అని కాదు.

మేమంతా ఆ కాలనీలో అద్దెకుంటున్నాం. ఆ కాలనీ ఇళ్ళ ఓనర్లందరూ హౌసింగ్ బోర్డువాళ్ళు. సొంత ఇళ్లు లేని వాళ్ళ కోసం కట్టించి ఇచ్చిన హౌసింగ్ బోర్డు కాలనీలో తమ పదకొండు సొంత ఇళ్ళల్లో ఉంటున్నారు.

ఆ రోజు ఆదివారం అవడం వల్ల ఉదయం పనిమిది గంటల వరకూ హాయిగా నిద్రపోవచ్చని నేను ప్లాన్ వేశాను. ఎందుకంటే నిద్ర అనేది

రెండు జెళ్ళ సీత
జంధ్యాల

శంకర్ దాదా జిందాబాద్

తెలుగు రాజధాని పౌరులకు రేషన్‌లో దొరికే పంచదార లాంటిది. లేదా సిమెంట్ అంత అపురూపమయినది అనికూడా అనుకోవచ్చు. మా ఎదురింట్లో వున్న సింహాద్రి మాత్రం నిద్రని కిరోసిన్‌తో పోలుస్తుంటాడెప్పుడూ.

ఎందుకంటే రాత్రి పన్నెండింటి వరకూ ఆ చుట్టుపక్కల ఎక్కడోచోట లౌడ్ స్పీకర్లలో సినిమాపాటలూ, అరుపులూ, కేకలూ వినబడుతూనే ఉంటాయ్. అంచేత అంత వరకూ గారంటీగా ఎవరికీ నిద్ర ఉండదు. పోనీ పన్నెండు తర్వాతే పడుకుందామా అంటే- మా కాలనీ పంపుల్లో నీళ్లు రాత్రి ఒంటిగంట నుంచీ రెండింటి వరకూ మాత్రమే వస్తాయ్.

“పోనీ రెండింటికి పడుకోవచ్చు కదా- దానికింత పెద్దరాద్ధాంతం ఎందుకట?” అని మీరు విసుక్కోవచ్చు.

కానీ రెండింటికి కూడా పడుకోడానికి వీల్లేదు. ఎందుకంటే రెండింటి నుంచీ మూడున్నర వరకూ మన ఆంధ్ర ప్రదేశ్‌లో దొంగలుపడే టైము. రోజూ ఆ టైములో మనింట్లోనో, పక్కింట్లోనో, లేదా కాలనీలో ఏదోక ఇంట్లో దొంగలు పడక తప్పదుకదా! మరి ఆ దొంగలు అలా ఊడ్చుకెళ్ళిపోయాక మనం నలుగురినీ పిలవడం- లేదా నలుగురూ మనల్ని పిలవడం- అందరూ కలిసి ఆ దొంగతనం గురించి మాట్లాడుకోవడం- జోకు లేసుకోవడం- జరుగుతుంది కదా. ఇక నాలుగ్గంటలకు పాల వాన్ వచ్చేస్తుంది.

అయిదు గంటల్లోపల పాల పాకెట్ తెచ్చుకోకపోతే- ఆ తరవాత దొరకదు.



శ్రీ భ్రమరాంబికా ఫిలింస్

రెండు జెళ్ళ సీత

జంధ్యాల కేశవరావు

మన పాలపాకెట్‌ని మరో పావలా ఎక్కువ ధరకు ఎవరికో అమ్మేస్తాడు బూత్‌వాడు. లేదా ఆ పాకెట్‌లో పాలు కొన్ని తీసేసి నీళ్ళు కలిపేస్తాడు. (ప్లాస్టిక్ పాకెట్‌లోని పాలు ఎలా కల్తీ చేస్తాడా అని మా కాలనీ వాళ్ళందరం ఎంతో ఆలోచించాంగానీ— ఇంతవరకూ ఎవరూ కనిపెట్టలేక పోయాం).

"పోనీ నాలుగున్నరకు పడుకోవచ్చు కదా, మాయ రోగమా?" అని మీరన వచ్చు. కానీ సరిగ్గా నాలుగున్నరకే పని మనిషి తలుపు కొడుతుంది.

ఆమె టైము నాలుగున్నర నుంచీ అయిదు వరకూ, ఆ అరగంట సేపూ అంట్లు ఎగిరిపడడం- దొల్లడం లాంటి శబ్దాలు ఎవరాపగలరు. పోనీ ఆ పని మనిషిని ఆరున్నరకు రమ్మందామా అంటే- "నేను నాలుగున్నర కయితేనే వస్తాను! ఇష్టం లేకపోతే రిజైన్ చేస్తాను" అని వార్నింగిస్తుంది. అంచేత అయిదింటి వరకూ నిద్ర ఖాళీ!

ఆ తరువాత వంట చేసే కార్యక్రమం ప్రారంభమయి పోతుంది. అప్పుడే న్యూస్ పేపరు

ఇవాళ 'ఈనాడు'లో ఏమి రాశారో చూద్దాం అనే కోరిక నిద్రను పూర్తిగా తరిమేస్తుంది. ఇక ఆరింటికి లేచి రెడీ అవడం ప్రారంభిస్తేగాని ఎనిమిదింటికి ఇంట్లో నుంచి బయటపడడం సాధ్యం కాదు. ఎనిమిదింటి నుంచీ రోడ్‌మీద బస్ స్టాప్‌లో ఆంధ్రప్రదేశ్ వారి ఆర్. టి. సి. బస్‌కోసం పడిగాపులు పడితేగాని తొమ్మిది గంటలకు. బస్ దొరకదు. తొమ్మిదింటి నుంచీ గంట న్నర పాటు అది చీమలా వేగంగా ప్రయాణిస్తే గానీ మన రాజధాని ట్రాఫిక్‌లో పది కిలోమీటర్ల దూరం వెళ్ళలేదు కదా!

కనుక ఆదివారం ఒక్క రోజు మాత్రమే కరువుతీరా నిద్రపోయేం దుకు ఎక్కువ అవకాశాలున్నాయ్.

అయితే ఆరింటికల్లా తలుపు గట్టిగా బాదడం వినిపించేసరికి అప్పుడే పడు తున్న నా నిద్ర కాస్తా ఎగిరిపోయింది.

ఎవరా తలుపింత భీకరంగా, ఇంత పొద్దున్నే బాదుతున్నారని చిరాగ్గా లేచి వెళ్ళి తలుపు తెరిచాను.

ఎదురుగ్గా శాయిరామ్ నిలబడి ఉన్నాడు.

"హలో— గు డ్ మా ణిం గ్" అన్నాడు నవ్వుతూ.

"గుడ్‌మాణింగ్" అన్నాను కోపంగా.

"మన కాలనీలో ఎనిమిదింటికి

మీటింగుంది" అన్నాడు చిరునవ్వుతో.

"నాకు వళ్లు మండిపోయింది"

"మొన్నే కదా! దొంగల తాలూకు మీటింగయింది? అన్నాను చిరాగ్గా.

"అవును"

"అప్పుడు వాళ్ళూ మనం ఓ ఎగ్రిమెంట్ కొచ్చేంకదా!"

"వచ్చాం !"

"మరింకెందు కిప్పుడే మీటింగ్?

"ఇది ఎలక్షన్ మీటింగ్ !"

"ఎలక్షన్ మీటింగా?"

"అవును!"

"నీకేం పిచ్చెక్కలేదు కదా! మొన్నేగా ఎలక్షన్లయ్యాయ్?"

"అయాయ్ గానీ- అప్పుడు మన నియోజక వర్గం నుంచి గెలిచిన కాంగ్రెస్ (ఉబ్ల్యూ) అభ్యర్థి ఆత్మహత్య చేసుకున్నాడు. అందుకని బై ఎలక్షన్"—

"అరె! ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడుట?"

"తప్పక మినిష్టర్ అవుతాడని ఉన్న ఆస్తంతా ఖర్చు చేశాడట! మంత్రి పదవి దొరకలేదు. ఇంకేం చేస్తాడు పాపం!"

"అయితే ఇప్పుడు మనం మీటింగ్ ఎందుకు పెట్టుకోవాలి?"

"ఎందుకేమిటి? ప్రతి ఎలక్షన్ కి

రెండు జెళ్ల సీత

జంధ్యాల కేశవరావు

మన కాలనీ వాళ్ళందరం కలసి మీటింగ్ పెట్టుకుని ఏ పార్టీకి ఓటు చేయాలో నిర్ణయించుకోవడం మామూలేగా?"

"ఇంకా నిర్ణయించుకొనే దేముంది? మన కాలనీ ఎప్పుడూ కాంగ్రెస్ (డబ్ల్యూ)కేగా వోటు వేసేది?"

"కానీ ఈసారి కొత్తపార్టీ వచ్చింది కదా? అందుకని మళ్ళీ ఓసారి డిస్కస్ చేసుకుంటే ..."

"కొత్తపార్టీ ఏమిటి?" ఆశ్చర్యంగా డిగాను.

"కాంగ్రెస్ (జెడ్)"

"కాంగ్రెస్ జడ్డా ?"

"అవును!"

"అంటే ఈ కాంగ్రెసుల్లో అదే ఆఖరిదన్నమాట! ఇంక పార్టీ చీలేందుకు అవకాశం లేనట్లేగా!"

"ఎందుకు లేదూ?"

"ఎందుకేమిటి? ఇంగ్లీష్ లిపిలో అక్షరాలు జెడ్ వరకేగా ఉంది."

శాయిరామ్ నవ్వాడు.

"పిచ్చివాడా! రెండక్షరాలతో మళ్ళీ కొత్త సిరీస్ మొదలు పెట్టవచ్చుగా?"

నాకర్థం కాలేదు.

"అంటే?"

"అంటే కాంగ్రెస్ (ఎ.బి.) కాంగ్రెస్ (జెడ్-హెచ్) అలా లక్షల కొద్ది కాంబినేషన్లతో కోలెడు పార్టీలు ఏర్పాటు చేసుకోవచ్చు."

"నిజమే!" వప్పుకున్నాను.

"అయితే పద - త్వరగామరి. ఎనిమిదింటికల్లా మీటింగ్ మొదలెట్టాలి"

వారానికో రోజు దొరికే ఈ రేషన్ నిద్రని వదులుకోడానికి నాకు మనసొప్పలేదు.

"నాకొంచం పని ఉంది గురూ! మీరు మీటింగ్ స్టార్ట్ చేసేయండి. తరువాత వస్తాను-" అన్నాను బద్ధకం మాదేస్తూ.

"అదేం కుదరదు. కాలనీ కమిటీ వైస్ ప్రెసిడెంట్ వయ్యుండి, నువ్ రాకపోతే అందరూ గొడవచేస్తారు-"

"సరే" అన్నాను గత్యంతరంలేక.



ఇంకోసారి చస్తే కాలనీ కమిటీ పదవు లేమాత్రం వప్పుకోకూడదని అప్పటికప్పుడే నిర్ణయించుకున్నాను.

శాయిరామ్ వెళ్ళిపోగానే - నేను రెడీ అయి మీటింగ్ జరిగే చోటుకి చేరుకున్నాను. అప్పటికే శాయిరామ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాబట్టి తానే దగ్గరుండి వేదిక, మైక్, షామియానాలు అన్నీ ఏర్పాట్లు చేయించేశాడు.

ఎనిమిదింటికి కాలనీలోని వాళ్ళు చాలామంది మీటింగ్ కొచ్చేశారు.

"కాలనీ కమిటీ ప్రెసిడెంట్ జనార్ధన్ గారు ముందు మాట్లాడతారు" అన్నాడు శాయిరామ్ మైక్ దగ్గర నిలబడి.

జనార్ధన్ మైక్ దగ్గర కొచ్చాడు.

"సోదరులారా! ఉన్న పార్టీలతోనే మనందరం నానా ఇబ్బందులూ పడుతూంటే గోరుచుట్టు పై రోకటిపోటులా ఇప్పుడు కాంగ్రెస్ (జెడ్) అవతరించింది. ఆ పార్టీ తాలూకు అభ్యర్థి నిన్నే మన కాలనీకొచ్చి మనం ఆయనకే ఓట్లు వేస్తే మన కాలనీలో ప్రతి ఇంటికీ ఓ ఇత్తడి బిందె ఇస్తానన్నాడు. కనుక మనం ఇప్పుడు పరిస్థితిని సమీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది."

"ఇత్తడి బిందె ఏ సైజుది?' ఎవరో ఒకామె ఆడాళ్ళలో నుంచి అడిగింది.

"సైజు వివరాలు ఆయన మనకింకా అందజేయలేదని నేను మనవి చేస్తున్నాను-"

మిగతాపార్టీలవాళ్ళు ఏమంటున్నారు" మరొకావిడ అడిగింది ఆశగా.

"మిగతా వాళ్ళలో కాంగ్రెస్ (డబ్ల్యూ) వాళ్ళు మళ్ళీ అదివరకులాగానే ప్రతి ఓటుకి ఓ చెంబా ఫ్రీగా ఇస్తారు. టోకున అరడజను ఓట్లున్న ఇంటికి చెంబెకు తోడుగా స్టీలు గిన్నె కూడా ఇస్తారు. ఇక కాంగ్రెస్ (ఎక్స్) వాళ్ళు ప్రతి ఇంటికీ ఓ ప్లాస్టిక్ బకెట్ ఇస్తామంటున్నారు. కాంగ్రెస్ (క్యూ) వాళ్ళు - ఆ అభ్యర్థికి పౌల్ట్రీఫారమ్ ఉండడం చేత ప్రతి ఇంటికీ ఓ అమెరికన్ బ్రాయిలర్ చికెన్ ఇస్తారట. ఒకవేళ ఎవరయినా కోడి తిననివారుంటే వాళ్ళకి కోడికి బదులుగా కోడిగుడ్లు ఇచ్చేస్తారు. కాంగ్రెస్ (జి) వాళ్ళు ప్రతి ఓటరుకీ పదకొండు గాలన్ల గుడంబా పోస్తారట. కనుక—"

అతని మాట పూర్తి కాకుండానే ఒకావిడ లేచి నిలబడింది.

"మిగతా పార్టీలు ఇస్తామంటున్న సామాన్లన్నీ ఇదివరకు ఎలక్షన్లలోనే సమకూర్చుకున్నాం. ఇంతవరకూ



ఎవరూ ఇత్తడిబిందె ఇవ్వలేదు కాబట్టి మన ఓటు కాంగ్రెస్ (జెడ్) కేసేద్దాం"

దాంతో అంతా రణగొణ ధ్వనులు మొదలయ్యాయ్.

"ఆ బిందె సైజు తెలుసుకోందే మాకెలా ఇస్తా..?" అని ఒకరు.

"నా చీరలన్నీ బొత్తిగా చిరిగి పోయాయ్ పిన్నిగారూ! బిందె బదులు నాలుగు చీరలిమ్మంటే ఇవ్వరంటారా" అని ఇంకొకావిడ.

"కిందటిసారి వాళ్ళిచ్చిన స్టీలు చెంబాలు తుప్పు పట్టిపోయాయ్. ఆ నచ్చినోళ్ళను ముందా చెంబెలు వాపస్ తీసుకొని మంచివి ఇమ్మని కబురు చేయండి" అని ఇంకొకావిడ.

"అవునవును. ఎంత కాలం ఈ చిల్లర బేరాలు?" ఇంకెవరో సపోర్ట్ చేశారు.

నేను గొంతు సవరించుకున్నాను.

"అంత ఖరీదయినవి ఎవరిస్తారు? ఒక్కో ఇంటికీ ఓ టి.వి. సెట్టంటే చూడండి మరి - కనీసం రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది వాళ్ళకి. అదెలా సాధ్యం?" అన్నాను నచ్చచెప్తూ.

"ఏం మాయరోగమెమిటి?

రెండు జెళ్ళ సీత

జంధ్యాల కేశవరావు

రెండుజెళ్ళ సీత

జంధ్యాల కేశవరావు

ఈ రణగొణ ధ్వనిలో నుంచి ఒకావిడ కంఠం ఖంగుమని మోగింది.

"అని వస్తువుల ధరలూ పెరిగిపోయాయ్. ఇంకా ఈ బిందెలూ, చీరలూ, చెంబాలూ ఏమిటి నా మొఖం. టి.వి. సెట్లుగానీ, స్టీలు అల్మారాలుగానీ ఇవ్వమని అడగరాదూ? సిమెంటు కుంభకోణాల్లోనూ, ప్రభుత్వ భూముల కుంభకోణాల్లోనూ ఇంక ఇతరత్రా ఇంతకు పాతికరెట్లు సంపాదించుకోరా?" విరుచుకుపడిందొకావిడ.

"సంపాదించుకున్నా గానీ - వాళ్లు ఖర్చు చేయరు-" నన్ను సమర్థిస్తూ అన్నాడు జనార్ధన్.

"చేయకపోతే పోనీండి. మన ఓటు కూడా వాళ్ళకేయం" అందామె మొండిగా.

ఆడాళ్ళతోనూ, పోలీసులతోనూ ఎప్పుడు వాగ్వివాదం పెట్టుకోకూడదని మా కాలనీ గోపాల్రావ్ చెప్పిన విషయం నాకు గుర్తుకొచ్చింది. అంచేత ఆ విషయం జనార్ధన్‌కికూడా గుర్తు చేశాను.

అతను వెంటనే సైలెంటయిపోయాడు.

ఈలోగా ఓ టాక్సీ వేగంగా వచ్చి ఆగిందక్కడ. అందరం ఆశ్చర్యంగా అటువేపు చూడసాగాం. క్సీలోంచి మా కాలనీలోనే ఉంటున్న శ్యామలావు ఖద్దరు చొక్కా, పంచెతో దిగి చిరునవ్వుతో మా అందరికీ నమస్కారం చేశాడు. అందరికీ మతిపోయినట్లయింది ఆ అవతారం చూసి.

"శ్యామల్రావుగారికీ జై" అంటూ వెనుకే వాళ్ళ పెద్దబ్బాయికూడా దిగాడు.

శ్యామల్రావు చిరునవ్వుతో వేదిక మీదకు వచ్చి నిలబడి జనార్ధన్‌తోనూ, శాయిరామ్‌తోనూ, నాతోనూ కరచాలనం చేశాడు.

"తమరు అనుమతిస్తే నా ఓటర్లకు ఓ అభ్యర్థన చేస్తాను" అన్నాడు చిరునవ్వుతో.

"మీ ఓటర్లేమిటి?" ఆశ్చర్యంగా అడిగాడు జనార్ధన్.

"మీరంతా నా నియోజకవర్గంలోని ఓటర్లేకదా! కనుక మన కాలనీఓట్లన్నీ నాకే వేయడం న్యాయమని మనవి చేస్తాను" చిరునవ్వుతో అన్నాడు.

ఆ చిరునవ్వు చూస్తూంటే నేను చూస్తున్నది కలో నిజమో అర్థం కావటం లేదు నాకు. నేను ఆ కాలనీలో గత పదేళ్లుగా ఉంటున్నాను. ఈ పదేళ్ళలో ఏ ఒక్కరోజు కూడా నవ్వటం ఎవ్వరూ చూడలేదు.

"అంతే.... అంతే.... మీరు ఎలక్షన్లో ...."

"అవున్నాయినా ! మన నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్నాను." అప్పుడే పుణ్యక్షేత్రాలన్నీ సందర్శించి వచ్చిన పెద్దమనిషిలా శాంతంగా అన్నాడతను.

మా సంభాషణ అంతా మైక్‌లో అందరికీ వినబడుతూండడం వల్ల సభలో కలకలం బయల్దేరింది.



"సోదరులారా ! మీకు నన్ను నేను పరిచయం చేసుకోవాల్సిన అవసరం లేదని నాకు తెలుసు. ఎందుకంటే నేను మీ వాడిని. మీలో పుట్టి పెరుగుతున్న మన కాలనీవాడిని. ఈ ఎలక్షన్లో నేను కూడా ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని మీ అందరకూ తెలియ జేయడానికి ఎంతో సంతోషిస్తున్నాను. నిజానికి నా కసలు రాజకీయాలంటే మీ అందరి లాగానే చిరాకు. కాని ఈ రోజున మన దేశంలోని అస్తవ్యస్త పరిస్థితులు చూశాక గుండె ద్రవించిపోయి ఒక్క దూకు దూకాను. కనుక నన్ను మీరం



శ్రీ భ్రమరాంబికా ఫిలింస్

రెండు జెళ్ల సీత

జంధ్యాల కేశవరావు

దరూ తప్పక ఎన్నుకుంటారని ఆశిస్తు న్నాను. నన్ను ఎన్నుకుంటే 107 - ఎ నెంబర్ బస్ని కాలనీ లోపలి వరకూ లాక్కొస్తాను. పైప్స్‌లో మంచినీళ్లు దొరికే టైమును అర్ధరాత్రి నుంచి ఉదయం మూడింటికి మార్చేస్తాను— ఇంకా ఇలాంటివి బోలెడు చేస్తాను." అంటూ ఆ తరవాతేం చెప్పాలో తెలీక ఆగాడతను.

"ఇంతకూ మీరేమిస్తున్నారు మరి? బిందెలా, చీరలా?" ఒకావిడ అడిగింది మధ్యనుంచి.

"అమ్మా! మీకో నమస్కారం. నాకంతటి తాహతు లేదు. నేనేమీ ఇవ్వలేను"

"మరి అవతలి వాళ్లు అవన్నీ ఇస్తుంటే ఎవరొదులుకుంటారు?"

"అయ్యో! వదులుకోమని ఎవరన్నారమ్మా. ఎవరేమిస్తే అది తీసుకోండి. ఎలక్షన్లుండగానే ఇల్లు చక్కబెట్టుకోమన్న సామెత ఉండనే ఉంది గదా. అందరి దగ్గరా అన్నీ తీసుకుని ఓటు మాత్రం నాకు వేయండి. నాలాంటి బీదాడికి ఓటు దానం చేస్తే ఎంతో పుణ్యం మీకు. దానాలన్నిటిలోకీ 'ఓటుదానం' గొప్పదని మన శాస్త్రాలు ఘోషిస్తూనే ఉన్నాయికదా".

అందరూ చర్చించుకోవడం మొదలెట్టారు. చర్చ ముగిసేవరకూ అతను నమస్కారం పెడుతూ అలాగే ఉండిపోయాడు.

చివరకు అందరూ కలసి శ్యామ్రావుకే ఓటు వేయాలన్న నిర్ణయాని కొచ్చారు.

ఆ నిర్ణయం విన్నవెంటనే శ్యామ్రావు ఆనందంతో పొంగిపోయాడు.

"నాకు చాలా సంతోషంగా ఉంది. మన కాలనీ ఓట్లంటే మాటలు కాదు. షుమారు అయిదువేల ఓట్లు. నేనింక ఎలాంటి ఢోకా లేకుండా గెలుస్తాను. నమస్తే - నమస్తే" అంటూ నమస్కారాలు చేసుకుంటూ టాక్సీ దగ్గరకు వెళ్ళాడు. వెనుకే అతని కొడుకు "శ్యామ్రావుగారికీ జై" "దేశ్ కీ నేతా - శ్యామ్రావ్ బన్‌తా" "ఇండిపెండెంట్ అభ్యర్థి శ్యామ్రావ్ - జిందాబాద్-" అని అరుచుకుంటూ వెళ్ళాడు.

టాక్సీ వెళ్ళిపోగానే జనార్దన్ మళ్ళీ మైక్ దగ్గర కొచ్చాడు.

"కాలనీ వాళ్ళందరం కలసి శ్యామ్రావు గారికే ఓటు వేయాలని నిర్ణయించడం నిజంగా చాలా గొప్ప విషయం. శ్యామ్రావుగారు డబ్బుకి బీదాదే



గాని చదువులో కాదు. ఆయన రెండు సార్లు బి. ఏ. పాసయ్యారు. ఓసారి కార్పొరేషన్ ఎలక్షన్లో నుంచుని ఓడి పోయారు గనుక రాజకీయ అనుభవం కూడా ఉంది."

అతనలా మాట్లాడుతూండగానే మరో అరడజను టాక్సీలు వచ్చి ఆగాయ్ అక్కడ. మొదటి టాక్సీలో నుంచి ఎర్ర టిక్కీ బనీనూ, పచ్చ పాంటూ వేసుకున్న నల్లని లావుపాటి ఆకారం దిగింది. ఆ ఆకారం వెనుకే మరికొన్ని ఆకారాలు పంచరంగుల బనీన్లూ, దుబ్బు జుట్లూ, చేతుల్లో కత్తులూ, చైన్లతో దిగారు. ఒక్కొక్కరే రొమ్ము విరుచుకుని నడుస్తూ అక్కడ షామియానాలో ఉన్న మా గస్తీ పోలీసుల్లా నిలబడ్డారు.

"ఈ కాలనీ ప్రెసిడెంటెవరు వయా ఈడ?" అంటూ ఓ పచ్చ బనీను నా దగ్గరకొచ్చి అడిగాడు.

"ప్రెసిడెంటా- అదుగో- వారే!" అంటూ జనార్దన్ని చూపించాను.

"ఏయ్ ప్రెసిడెంటూ- జరా బయట కొచ్చి శంకర్దాదాని కలువ్!" అన్నాడతను జనార్ధన్తో.

"శంకర్ దాదానా?" ఉలిక్కిపడి అడిగాడు జనార్దన్.

"అవ్!"



రెండు జెళ్ళ సీత

జంధ్యాల

అందర మొఖ మొఖాలు చూచు కున్నాం.

శంకర్ దాదా అంటే మాఏరియాలో తెలీనివారు లేరు. వాడు చేసే కిరాత కాలు అందరికీ తెలుసు.

ఎప్పుడూ తన గాంగ్ ని వెంబడేసు కుని రోడ్లమీద అడ్డుపడ్డ వాడినల్లా పొడుస్తూ, ఉంగరాలు, గడియారాలు, డబ్బు లాక్కుపోవడం చాలా మామూలు విషయం.

"ఇప్పుడు.... నా. నా నా.... తో ఏమిటి ఏ....ఏ....ఏ.... పని?" అంగా రుగా అడిగాడు జనార్ధన్.

"గట్ల వరెషానెందు కవుతున్నవ్. శంకర్ దాదా జర్ర నీతో మాట్లాడాల్నని వచ్చిండు వయా. నడుమల్లా!"

"అలాగే. పదండి! రు కూడా రం వెళ్దాం!" అన్నాడు జనార్ధన్ మావంక చూస్తూ.

ముగ్గురం కలపి శంకర్ దాదా దగ్గర కెళ్లాం.

"నమస్కారమండీ! నేనే జనా ర్ధన్ ని." వినయంగా అన్నాడు జనార్దన్

"నమస్తే అన్నా! నిన్ను కలవాల్నని నాల్గుదినాలకెల్కి కోషిష్ చేస్తున్న!" అని షేక్ హాండిచ్చి నా వంక చూసి "నువ్వెవరు?" అనడిగాడు.

"నా పేరు ఉదయార్కర్!"

"నీ పేరు గాదువయ్యా అడిగెదిది. నువ్వెవరు అనడుగుతున్న!"

"అదా. అదీ. నేను కాలనీ వైస్ ప్రెసిడెంట్ నండీ!" వినయంగా అన్నాను.

"నీయవ్వ- గట్ల చెప్పరాదువయ్యా! నాకు తెలియకనేపాయె, ఏదీ. చెయ్ కలుపు." అంటూ చేయ్ జాపాడు.

అయిష్టంగానే కరచాలనం చేశాను.

"నేను కాలనీ కమిటీ ఆర్గనైజింగ్ శెక్రటరీ నండీ!" ఎందుకయినా మంచి దని అడగకముందే చెప్పేసుకున్నాడు శాయిరామ్.

"నీయవ్వ- మంచి గయింది— అందరు ఈడనే జమయిర్రు!" చెయ్ కలుపు అంటూ శాయిరామ్ తో కూడా కరచలన జేశాడు.

"అది సరేగాని, నేనిప్పుడు ఈడకి ఎందుకొచ్చిన్నానోఎరుకనా?" జనార్దన్ ని అడిగాడతను".

"తెలీదండీ!"

"నేను ఎలక్షన్ల ఎమ్మెల్లేగా నిల బడినా. నమజయిందా! అగో. అపని. మీదనే ఈడకొచ్చిన! మీరు నాకు జర్ర మదద్ చేయండ్రి భాయ్- మీ కాలనీ



ఓళ్ళందరూ- మీ మాటకు ఇజ్జతిస్తరని మా గాంగోళ్లు చెప్పిన్రు!" ముగ్గురం షాక్ తిన్నట్లయిపోయాం।

"అలాగే నండి. అందరికీ చెప్పి తప్పక మీకే వేయిస్తాము-" అన్నాడు జనార్దన్ షాక్‌నుంచి త్వరగా తేరుకుని.

"అయితే నడుమల్లా! మైక్‌ల నేను గూడ జర మాట్లాడ్నికి కొశిష్ జేస్త!" అంటూ మైక్ దగ్గరకు నడవసాగాడు. ముగ్గురం అతని వెనుకే నడిచాము. "సోదర సోదరీమణులారా, ప్రస్తుతం అర్జంటుగా ఓ విషయం మనవి చేయదల్చుకున్నాను. మన నియోజక వర్గం నుంచి శంకర్‌దాదా కూడా పోటీ చేస్తున్నట్లు ఆయనే స్వయంగా ఇక్కడికొచ్చి తెలియజేశారు. శంకర్‌దాదా గురించి నేను మీకు చెప్పాల్సిందేమీ లేదు. ఆయన పేరు చిన్న పిల్లలక్కూడా తెలుసు. కనుక మన ఓట్లన్నీ ఆయనకే వేయాలని ఆయన కోరుతున్నారు. ఇప్పుడు శంకర్‌దాదా మాట్లాడతారు-" అనేసి పక్కకు జరిగాడు జనార్దన్.

శంకర్‌దాదా మైక్ దగ్గర కొచ్చి అందరికీ నమస్కారం పెట్టాడు.

"ఈడు నోళ్ళందరికీ సలాం జెప్తున్న. జనార్దనన్న నా గురించి మీకు మంచిగ చెప్పిండు. ఈడునోళ్ళల్ల కొంతమంది సోంచాయిస్తుండొచ్చు.



"దాదాగిరీ చేసేటోడు- ఎమ్మెల్లేగ ఎట్ల నిలబడ్డాడు అని."

"నిజం వయ్యా, నేను మర్డర్లు చేసిన, దొంగతనం జేసిన, జైలు కెళ్ళిన, రేప్‌లు చేసిన, కానీ ఇన్ని దినాలు మనదేశం పరిపాలించే టోండ్లలో ఇవన్నీ చెయ్యనోళ్ళెవళు? మంచిగ సోంచాయించండ్రి. ఇయ్యాల్రేపు పేపర్లలో చూస్తున్రు గదా. సిమ్మెంటమ్ముకునే టోడొకడు, ప్రభుత్వం బూము లమ్ముకునేటోడొకడు, డాక్టర్ల కొలువు లమ్ముకునేటోడొకడు- గిట్ల మినిష్టర్లందరూ దందాలు జేస్తున్రు. గిసంటోళ్ళకు ఓట్లు వేస్తారు వయ్యా? నిన్నుగిట్ల మీరు గెలిపించిన్రంటే- ఖసమ్‌తోటి జెప్తున్న. నేను ఈ మర్డర్లు చేసెడిది, దొంగతనాలు, రేప్‌లు చేసెడిది- అన్ని ఇడిచిపెడత. ఏం జెప్తున్న? సమజయిందా. ఇంక నేను పోవాల్నా మల్లా?"

ఎవ్వరూ ఏమీ మట్లాడ లేదు. అందరూ భయంతో గుడ్లప్పగించి చూస్తూండిపోయారు.

"అచ్చా మైజారవూ అన్నా. ఈళ్ళందరితో ఓట్లెయిపించే జుమ్మేదారి మీది. ఏమంటున్న. నాల్గు దినాలు అయినాక వస్త మల్లా." అనేసి వెళ్ళిపోయాడతను. మరుక్షణంలో టాక్సీలన్నీ వెళ్ళిపోయినయ్.

"ఏమిటి? రౌడీ వెధవకు మనం ఓట్లెయ్యాలా? అయ్యో ఏం కాల మొచ్చింది."

"ఇలా ఎవడుబడితే వాడే నిలబడితే ఎలా?"

"మన కాలనీలో అందరూ గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఉండి- అందరూ కలసి అక్షరం ముక్కరాని రౌడీకా ఓట్లువేసి గెలిపించడం-" ఇలా రకరకాల వ్యాఖ్యలు గుప్పుమని చెలరేగాయ్ శంకర్‌దాదా వెళ్ళిపోగానే. శాయిరామ్ మైక్ దగ్గర కొచ్చాడు.

"సోదర సోదరీమణులారా, ఇప్పుడు అనుకోని పరిస్థితి ఎదురయింది మనకి. శంకర్‌దాదా ఓట్లు తనకే వేయమని వార్నింగిచ్చాడు. వేయకపోతే ఏం జరుగుతుందో మనందరం తెలిగ్గా ఊహించవచ్చు. వాళ్ళ గాంగ్ వాళ్ళందరూ కత్తులు తీసుకుని మన కాలనీ అంతా స్వైరవిహారం చేసేస్తారు. అంచేత మనం ఇంతకుముందు శ్యామలావ్‌గారి కిచ్చిన మాట ఉపసంహరించుకుందాం. ఏమంటారు?" యాదగిరి లేచి నిలబడ్డాడు.

"మీరూరికే పరిషానవు తున్నారు

గానీ మనం వాడికి వోటు వేయలేదన్న విషయం శంకర్‌దాదా కెలా తెలుస్తుంది?"

"పిచ్చాడి లాగున్నావ్- మన కాలనీ పక్కనున్న పోలింగ్ బూత్‌లో వోట్లు లెక్కెట్టేప్పుడు తెలీదూ?"

"తెలుస్తే ఏం జేస్తాడంటావ్?"

"కత్తులు- స్వైరవిహారం- మనలో వెయ్యిమందికి కత్తిపోట్లు, పాతిక మంది దుర్మరణం- ఇలా సాగిపోతుంది ఆ మర్నాడు పేపర్లో వార్త."

అందరూ నిశ్శబ్దం అయిపోయారు మీటింగ్ అర్ధాంతరంగా ముగిసిపోయింది.

"సోదరులారా. తిరిగి మనందరం వచ్చే ఆదివారం ఇక్కడ కలుసుకుని ఎవరికి వోటు వేయాలో ఫైనల్‌గా నిర్ణయించుకుందాం." అన్నాడు శాయిరామ్.

అందరూ ఎవరిళ్ళకు వాళ్ళు బయల్దేరారు.

నాల్రోజులన్నా అవకముందే కాలనీ వాళ్ళందరూ బలవంతంగా అర్ధరాత్రి సమావేశం జరపాల్సి వచ్చింది. అందుక్కారణం సిరాజుద్దీన్ అనే

అభ్యర్థి. అతగాడు తన తాలూకా వందమంది అనుచరులతో కాలనీని చుట్టుముట్టి అందరికీ కర్రలు చూపి లాక్కొచ్చారు. శాయిరామ్ కళ్ళు నులుముకుంటూ సమావేశం ప్రారంభించాడు.

"సోదరులారా మన నియోజకవర్గం నుంచీ పోటీచేస్తున్న అభ్యర్థి శ్రీ సిరావుద్దీన్ గారి విన్నపంవల్ల - మనం అర్జంటుగా -"

"విన్నపం గాదువయ్యా - జబర్దస్తీ చేసినా గట్ల చెప్పనికి భయమేమున్నది?" అన్నాడు సిరాజుద్దీన్ పౌరుషంగా.

"ఆ. అదే బలవంతంగా మన నిక్కడ సమావేశపరచడానికి కారణం ఏమిటంటే మన కాలనీ వాళ్ళందరూ ఆయనకే ఓట్లు వేయాలని ఆయన అభ్యర్థిస్తున్నారు -"

ఇగో - గదే గ త్మాట. నాకేం గర్జ్‌వయ్యా బతిమాలానికి. జబర్దస్ చెప్తున్న. పూరా వోట్ నాకే ఎయ్యాల్న ఏమంటున్న. ఎయ్యకుంటే కత్తితో కిరికిరవుతది. సమజయిందా?"

"ఆ, అయిందిసార్,"

"అయితే నాగురించి, నేంతకు ముందు చేసినదంతా గురించి కూడా చెప్పు ఆళ్ళకు-" అన్నాడు సిరాజుద్దీన్.



"సోదరులారా. సిరాజుద్దీన్ గారి గురించి మీకు వేరే చెప్పనవసరంలేదు. ఆయనకూడా చిన్నప్పటినుంచీ జైలు కెళ్తూనే ఉన్నారు. ఈ రోజున కూడా జానికి జైల్లోనేఉండాల్సిందిగాని మనకోట్ల కోసం జామీనులో వచ్చారు ఆయన అంతర్రాష్ట్రీయ జేబుదొంగ అన్న విష విషయం మీరు పేపర్లలో చూసే ఉంటారు. లేదా అనుభవ పూర్వకంగా నయినా గ్రహించి ఉంటారు. కేవలం తను ఒక్కడే సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్ క్రింద ప్రారంభించిన అతని 'పిక్‌పాకెట్' సంస్థ నేడు అనేకవేల మందిసభ్యులతో కిటకిటలాడిపోతోంది. అప్పుడు సంవత్సరానికి పాతికవేలు టర్నోవర్ ఉంటే ఇప్పుడది ఇరవై కోట్ల రూపాయలకు చేరుకుంది సిరాజుద్దీన్‌గారిది మంచి మనసు అనడానికి నిదర్శనం - ఆయన ఆ సంస్థద్వారా ఎంతో డబ్బు ఇంకా సంపాదించే అవకాశం ఉన్నా - ఆ వృత్తిని మానేయడం నిజంగా ఎంతో గొప్ప విషయం ఇది. కామధేనువు లాంటి వృత్తినెవరయినా వదులుకోగలరా - ఒక్క సిరాజుద్దీన్‌గారు తప్ప."

అందరూ తప్పట్లు కొట్టారు.

"ఇగో— తాళీ బజాయించితే నేను



ఖుష్ అవుతానసుకోకండ్రి. కాలనీలోని ఓట్లన్నీ నాకే పడాల్న. ఇయాల్టి నుంచి ఈ కాలనీలోకి ఇంకెవళ్ళూ రాకుండా మా షాగిర్దీల్ని పహరా పెడ్తన్న- ఇంకెవళ్ళ మాటా ఇనకండ్రి. ఇంకెవళ్ళకీ వోటేయకండి. సమజయిందా?"

"అయింది." అన్నాయి కొన్ని గొంతులు.

"ఇకపోండి, వోట్ల ఇసయంల నకరాలు చేస్తే మాత్రం కత్తితో కిరికింపుతది." సిరాజుద్దీన్ వెళ్ళిపోయాడు

అతని శిష్యులు ఇద్దరు మాత్రం అక్కడే గస్తీ తిరగసాగారు అందరం నిశ్శబ్దంగా ఎవరిళ్ళకు వాళ్లు చేరుకున్నాం.

ఆదివారం రానేవచ్చింది.

కాలనీ వాళ్ళందరూ సమావేశానికి హాజరయారుగానీ ఎవరి మొఖాన్నా కళ లేదు. ఎవరూ బిందెల గురించీ, స్టీలు గిన్నెల గురించీ చీరల గురించీ మాట్లాడడం లేదు.

'సోదరసోదరీమణులారా: ఎవరెంత బెదిరించినా మన కాలనీ ఓట్లన్నీ కాద్గో గొప్పో చదువూ సంస్కారం ఉన్న శ్యామ్రావ్‌గారికే వేయాలని అందరూ అభిప్రాయం వెలబుచ్చారు" అని జనార్దన్ చెప్పగానే అంతటా చప్పట్లు మార్మోగిపోయాయ్. సరిగ్గా అప్పుడే టాక్సీలోంచి దిగాడు శ్యామ్రావ్.

ఆయన వెనుక ఆయన కొడుకు "ఈరిగాడూ జిందాబాద్" అని అరుస్తూ మామధ్యకొచ్చాడు.

అందరూ నిర్ఘాంతపోయారు. శ్యామ్రావ్ చిరునవ్వుతో మాట్లాడసాగాడు.

"సోదర సోదరీమణులారా, నేను కాంగ్రెస్ (జెడ్) అభ్యర్థి అయిన ఈరిగాడిని బలపరుస్తూ పోటీనుంచి విరమించుకుంటున్నానని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. కనుక మీ అందరి వోట్లుకూడా ఈరిగాడికే వేస్తారని ఆశిస్తాను-" అనేసి నమస్కారం చేసి వెళ్ళిపోయాడు.

అందరి మొఖాలూ పాలిపోయాయ్.

"మోసం. దగా. ఈరిగాడి దగ్గర పాతికవేలు కొట్టేసి విత్‌డ్రా అయిపోయాడు" అన్నాడు శాయిరామ్.

"ఆఁ పాతికవేలు కొట్టేశాడా?" అరిచారు అందరూ.

"అవును. నిన్న ఈరిగాడి మనుషులే స్వయంగా చెప్పారు గానీ నేను

నమ్మలేరు-" కొద్దిసేపు అంతా కోలాహలంతో నిండిపోయింది.

కేవలం పాతికవేలే కాదు. ఎలక్షన్లో నిలబడ్డ ప్రతి అభ్యర్థికీ గవర్నమెంటు ఇచ్చే న్యూస్‌ప్రింటూ, పెట్రోలూ, వోటర్సు లిస్టులు, టెలిఫోను సౌకర్యం ఇవన్నీకూడా శ్యామ్‌లాల్‌గారు బ్లాకులో అమ్ముకుని లక్ష రూపాయలవరకూ సంపాదించాడని, ఆ తరువాత ఆయన కొన్న ఇల్లూ, చేసిన కూతురి పెళ్ళీ ఋజువు చేసాయి.

కొద్దిసేపు అంతా కోలాహలం—

"ఇంతకూ ఇప్పుడూ మన ఓటు ఎవరికి?" అడిగారు కొందరు.

"ఈరిగాడికే వేస్తే సరి" నేను సలహా ఇచ్చాను.

"నీకెంత ఇచ్చాడు వాడు?" ఎవరో అరచారు నేను సైలెంటయిపోయాను.

"ఈరిగాడా! వాడు చేసేది సారా వ్యాపారం. కల్తీసారాతో ఆ మధ్య అరవై మందిని ఉపా కట్టించాడు. వాడు ప్రజా ప్రతినిధా?"

"వద్దు-వద్దు" అని అరచారు కొంత





మంది స్త్రీలు.

"పోనీ కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి అంగముత్తుకి వేద్దామా?"

"వాడికా! వాడు రోడ్డుమీద కనబడ్డ ఆడాళ్ళ మంగసూత్రాలు లాక్కుని పారి పోతాడు కదా."

"పోనీ కాంగ్రెస్ (పి) అభ్యర్థి సంగతేమిటి?"

"వాడికసలు చదువే లేదుగా! బండీలో కూరగాయ లమ్మేవాడు!"

"అయితే ఇండిపెండెంట్ అభ్యర్థి రామ్‌సింగ్ మాటేమిటి?"

"వాడా? వాడి దగ్గర నుంచి మొన్నేగా పోలీసులు స్మగుల్డ్ సామాను పట్టుకుందీ?"

దాంతో జనార్దన్‌కి చిరాకేసు కొచ్చింది.

"సోదరులారా! ఇలా అందరికీ వంకలు పెట్టటం నాకేం నచ్చలేదు. మన దేశంలో ఎలక్షన్లో నిలబడే వారం దరూ ఇంచుమించుగా ఇలాంటి వారే! వాళ్ళల్లోనే మనఓటు ఎవరోకరికి వేయక తప్పదు." అన్నాడు విసుగ్గా.

అందరూ మళ్ళీ తర్కంలో పడ్డారు.

చివరకు అందరూ కలసి జనార్దన్‌కే ఆబాధ్యత అంటగట్టారు.

మా నియోజక వర్గంలో నిలబడ్డ వారందరిలోనూ ఎక్కువ చదువుకున్న వాడూ, తక్కువ మర్డర్లూ, రేప్‌లూ, జేబు దొంగతనాలూ, స్మగుల్డ్ వ్యాపా రం చేసే వాడూ అయిన అభ్యర్థి పేరు సూచించాల్సిందిగా ఆదేశించారు.

వాళ్ళ ఆదేశం మేరకు మేము ముగ్గు రం అన్ని పోలీస్టేషన్లకూ వెళ్ళి అతి తక్కువ నేరాలు చేసిన అభ్యర్థి పేరు గాలించి విజయం సాధించాం!

మా నియోజక వర్గంలో పోటీ చేస్తున్న వాళ్ళందరిలోకి శంకర్‌దాదా ఒక్కడే అందరి కంటె ఎక్కువగా చదువుకున్నాడు. (రెండో క్లాసు) అలాగే అతనొక్కడే అతితక్కువ మర్డర్లు చేశాడు (రెండొందల ఆరు). అతి తక్కువ రేప్‌లు చేసింది కూడా అతనే (పదహారు). అతితక్కువ కాలం జైల్లో ఉన్నది కూడా అతనే (ఆరేళ్లు). మరి చూస్తూ చూస్తూ వాడికెలా ఓట్లు వేస్తాం? కాని వోపక్క శంకర్‌దాదా కత్తులతో కాలనీ అంతా స్వైరవిహారం చేసే దృశ్యం కూడా మా కళ్ళముందు కనబడుతోంది. చివరకు ఎవరికీ వోటు వేయగూడదని నిర్ణయించుకున్నాం!

అయితే ఈ విషయం ఎలా తెలి

సిందో గాని సిరాజుద్దీన్ కి తెలిసింది. ఆ రాత్రి అతగాడు మా కాలనీ కొచ్చి అందరినీ అర్జంటుగా బయట సమావేశ పరచేశాడు.

"ఖబడ్దార్! ఓట్లు నాకేస్తామని వాదాచేసి గిప్పుడు పల్టాయించిపోతారు? నీయవ్వ- మీకు మంచిగ బుద్ధి జెప్త! నేనెసుంటోడ్నో మీ కెరుక లేదు!" అంటూ వార్నింగిచ్చాడు.

ఎవ్వరం మాట్లాడలేదు.

"అగో! మాట్లాడరు? సరే బిడ్డా! నేజ్జూసుకుంట! పదండ్రి!" అనేసి కోపంగా అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి ఎవ్వరికీ నిద్రలేదు. భయం!

తెల్లారు జామున ఎవరో కెవ్వున కేకలు పెట్టేసరికి అందరం ఉలిక్కి పడి లేచి బయటకు పరుగెత్తాం!

తీరా చూస్తే రాజేశ్వర్ కి కలవచ్చిం దట- తనని సిరాజుద్దీన్ చంపు తున్నట్లు- అందుకని వెర్రికేకలు పెట్టా డట.

ఎలాగోలా తెల్లారింది.

అందరం వోటింగ్ చేయడానికి బయల్దేరాం గానీ కాలనీ బయట సిరా

జుద్దీన్ శిష్యులు కర్రలు తీసుకుని నిల బడి కనిపించారు.

"ఏయ్! సాయింత్రం వరకూ కాలనీ వోళ్ళెవరూ బయటకు రాకండ్రి! వచ్చిర్రో కిరికిరివుతది!" అన్నారు బెదిరింపుగా.

వాళ్లతో గొడవెందుకని అందరం మళ్ళీ ఇళ్ళల్లో కొచ్చేశాం.

తీరా మధ్యాహ్నం రెండవుతుండగా కాలనీ అంతా శంకర్ దాదా తాలూకు రౌడీలు నిండిపోయారు.

"నీయవ్వ! మంచిగచెప్తె ఇనరుబే! లేండ్రి! నడవండ్రి ఓట్లెయ్యనీకి!" అంటూ అరవసాగారు.

"అయ్యా. వోట్లేస్తే సిరాజుద్దీన్ మమ్మల్ని చంపుతా నంటున్నాడండీ" అన్నాడు జనార్దన్.

"ఇగో- ఇదంతా నూకు తెల్వదు— మంచిగ చెప్పినాం. ఇనకుంటే మీదే జుమేదారి."

అనేసి వెళ్ళిపోయారు వాళ్లు.

సాయంత్రం మూడవుతుండగా మళ్ళీ కాలనీ వాళ్ళందరం అత్యవసర సమావేశం జరిపాం.

"ఆ రౌడీ వెధవల్తో ఎందుకొచ్చింది. వెళ్ళివాడికే వేసేద్దాం పదండి." అన్నాడు శాయిరామ్.

"చూస్తూ చూస్తూ వాడినా ఎన్ను



కునేది?" అన్నారొకరు.

"మన చేత్తో మనమే కళ్లు పొడుచుకుంటామా?" అందింకొకావిడ.

జనార్దన్ రెండు చేతుల్తో తల పట్టుక్కూచున్నాడు.

మరో అరగంట తర్వాత నాకో అయిడియా వచ్చింది.

"సోదరులారా! త్వరగా పోలింగ్ బూత్ కెళ్దాం పదండి. వెళ్లి, బాలెట్ పేపర్ వెనుక ముద్రవేసి వచ్చేద్దాం. దాంతో మన వోట్లన్నీ 'ఇన్‌వాలిడ్' అవుతాయ్. ఎవరికీ వేయలేదన్న సంతృప్తి మనకూ ఉంటుంది. వాడికే వేశామని వాడు అనుకుని మన జోలికి రాకుండా ఉంటాడు-"

అందరూ నా ఆలోచనకు చప్పట్లు కొట్టారు. కొంత మంది ఈలలు కూడా వేశారు. వెంటనే ఎలక్షన్ బూత్‌కి ఊరేగింపులా వెళ్లాం.

కానీ పది నిమిషాల్లో వెనక్కు తిరిగి రావాల్సి వచ్చింది. కారణం అప్పటికే మా వోట్లు ఎవరో వేసేశారు.

ఆ మర్నాడు రాత్రి మా కాలనీలో కొచ్చిన పెద్ద ఊరేగింపు చూడ్డానికి అందరం బయటి కొచ్చి నిలబడ్డాం! శంకర్‌దాదా పెద్ద కార్లో దండల మధ్య నిలబడి అందరికీ నమస్కరిస్తున్నాడు. "శంకర్‌దాదా జిందాబాద్" అంటూ కేకలు మారుమ్రోగిపోతున్నాయ్. అప్రయత్నంగా అక్కడ గుమికూడిన మేము కూడా అరిచాము.

"శంకర్‌దాదా జిందాబాద్"

★ ★ ★